RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER








ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 సంచిక : 377 పేజీలు : 5 వెల: రూ : 2 శుక్రవారం, 7- జూన్ 2024


## లోక్‌సభలో విపక్ష నేతగా రాహుల్ గాంధీ : శశి థరూర్





వాస్తవ తెలంగాణ న్యూస్ : పార్లమెంట్‌లో రాహుల్ గాంధీని విపక్ష నేతగా ఎన్నుకోవాలనే డిమాండ్‌ను కాంగ్రెస్ నేత శశి థరూర్ సమర్థించారు. తాను పలు ఇంటర్వ్యూలో ఇదే డిమాండ్‌ను ముందుకు తెచ్చానని గుర్తుచేశారు. దేశవ్యాప్తంగా రెండుసార్లు భారత్ జోడో యాత్రను చేపట్టిన రాహుల్ గాంధీ లోక్‌సభ ఎన్నికల ప్రచారంలోనూ విస్తృతంగా పర్యటించి క్యాంపెయిన్ నిర్వహించారని అన్నారు. లోక్‌సభలో కాంగ్రెస్ పార్టీకి సారథ్యం వహించే సత్తాను సాధించారని సమర్థించారు. రాజ్యసభలో మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభలో రాహుల్ గాంధీ పార్టీ నేతలుగా నాయకత్వం వహించడం పార్టీకి మేలు చేకూరుస్తుందనేది తన అభిప్రాయమని శశి థరూర్ స్పష్టం చేశారు.

## ఇవాళ, రేపు హైదరాబాద్‌లో భారీ వర్షాలు.. జర జాగ్రత్త..!



హైదరాబాద్,వాస్తవ తెలంగాణ న్యూస్ : తెలంగాణకు నైరుతి రుతుపవనాలు విస్తరించడంతో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. బుధవారం సాయంత్రం హైదరాబాద్‌లో వాన దంచికొట్టిన సంగతి తెలిసిందే. భారీ వర్షానికి నగరం అతలాకుతలమైంది. గంటల తరబడి వాహనాలు రోడ్లపైనే నిలిచిపోయాయి. గురువారం మధ్యాహ్నం సమయంలో కూడా నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. ఇవాళ రాత్రికి కూడా నగరంలో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో నగరవాసులు, వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. రేపు కూడా హైదరాబాద్‌లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, రంగారెడ్డి, వికారాబాద్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట జిల్లాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఇతర జిల్లాల్లో కూడా చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది. నిన్న సూర్యాపేట, నల్లగొండ, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో రాత్రంతా వాన పడింది. ఈ జిల్లాల్లో 170 నుంచి 180 మి.మీ. మధ్య వర్షపాతం నమోదైంది.




## తనయుడు అకీరాను మోదీకి పరిచయం చేసిన పవన్ కళ్యాణ్



వాస్తవ తెలంగాణ న్యూస్: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కూటమి అఖండ విజయం సాధించిన సంగతి తెలిసిందే. అలాగే పిఠాపురం ఎమ్మెల్యేగా భారీ మెజారిటీ గెలుపొందారు జనసేన అధినేత..పవర్ స్టార్ పవన్ కళ్యాణ్. తాజాగా ఎన్డీఏ సమావేశంలో పాల్గొనేందుకు తన భార్య అన్నా లెజినోవా, కుమారుడు అకిరా నందన్‌తో కలిసి ఢిల్లీ వెళ్లారు. ప్రధాని నివాసంలో నరేంద్ర మోదీని కలుసుకున్నారు. ఈ సందర్భంగా తన తనయుడు అకీరా నందన్‌ను ప్రధాని మోదీకి పరిచయం చేశారు పవన్. అలాగే మోదీకి చేతులు జోడించి నమస్కరిస్తూ కనిపించాడు అకీరా నందన్. అదే సమయంలో మోదీ అకీరా మీద చేయి పవన్ కళ్యాణ్‌తో మాట్లాడుతున్నారు. ప్రధాని నివాసంలో పవన్ కళ్యాణ్ కుటుంబసమేతంగా మోదీని కలిసిన ఫోటోస్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. ఎన్నికల ఫలితాల్లో పవన్ విజయం సాధించినప్పటి నుంచి అకీరా నందన్ స్పెషల్ అట్రాక్షన్ అయ్యాడు. పవన్ ఇంటివద్దకు భారీ సంఖ్యలో అభిమానులు చేరుకోగా.. వారికి నమస్కరిస్తూ కనిపించాడు. అలాగే తేదేపా అధినేత చంద్రబాబు వద్దకు వెళ్లినప్పుడు తన భార్య అన్నా లెజేనోవాతోపాటు తనయుడు అకీరాను తీసుకెళ్లారు. చంద్రబాబుకు పరిచయం చేశారు పవన్ కళ్యాణ్. పిఠాపురం ఎమ్మెల్యేగా పవన్ కళ్యాణ్ గెలవడంతో తండ్రిపై ప్రేమను చాటుతూ స్పెషల్ వీడియో షేర్ చేశాడు అకీరా నందన్. పవన్ కళ్యాణ్ 2014లో జనసేన పార్టీని స్థాపించారు. ఆ తర్వాత 2019లో మొదటిసారి ప్రత్యక్ష ఎన్నికలకు వెళ్లారు. ఆ సమయంలో పవన్ కు పరాజయం ఎదురైంది. 2024లో పిఠాపురం ఎమ్మెల్యేగా పోటీ చేసి భారీ మెజారిటీతో గెలుపొందారు.

## టీడీపీ దాడులతో ఏపీలో భయానక వాతావరణం : జగన్



వాస్తవ తెలంగాణ న్యూస్ : తెలుగుదేశం పార్టీ దాడులతో రాష్ట్ర వ్యాప్తంగా అత్యంత భయానక వాతావరణం నెలకొందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం ఏర్పాటుకాకముందే టీడీపీ మూకలు స్వైరవిహారం చేస్తున్నాయన్నారు. ఈ మేరకు గురువారం ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.'రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ దాడులతో అత్యంత భయానక వాతావరణం నెలకొంది. ప్రభుత్వం ఏర్పాటుకాకముందే టీడీపీ మూకలు స్వైరవిహారం చేస్తున్నాయి. ఎక్కడికక్కడ గ్రామ సచివాలయాలు, ఆర్బీకేల్లాంటి ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులను ధ్వంసం చేస్తున్నారు. వైఎస్సార్‌సీపీకి చెందిన నాయకులు, కార్యకర్తలకు రక్షణ లేకుండా పోయింది. అధికారపార్టీ ఒత్తిళ్లతో పోలీసు వ్యవస్థ నిస్తేజంగా మారిపోయింది. వెరసి ఐదేళ్లుగా పటిష్టంగా ఉన్న శాంతి భద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయి. రాష్ట్ర గవర్నర్ వెంటనే జోక్యం చేసుకుని పచ్చమూకల అరాచకాలను అడ్డుకోవాలని, ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు, ప్రభుత్వ ఆస్తులకు రక్షణగా నిలవాలని విజ్ఞప్తి చేస్తున్నాం. టీడీపీ దాడుల కారణంగా నష్టపోయిన ప్రతి కార్యకర్తకూ, సోషల్ మీడియా సైనికులకు తోడుగా ఉంటాం' అని జగన్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. కాగా, మంగళవారం వెలువడిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో జగన్ నేతృత్వంలోని వైఎస్సార్‌సీపీ పార్టీ ఘోర పరాజయం పాలైన విషయం తెలిసిందే. 175 అసెంబ్లీ స్థానాలకు కేవలం 11 స్థానాల్లో మాత్రమే గెలిచింది. ఇక తెలుగుదేశం పార్టీ 135 స్థానాల్లో అఖండ విజయంతో అధికారం చేపట్టేందుకు సిద్ధమైంది. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం %-% జనసేన %-% బీజేపీ కూటమి ఏకంగా 164 స్థానాలను కైవసం చేసుకుంది. దీంతో ఓటమిని అంగీకరిస్తూ జగన్ సీఎం పదవికి రాజీనామా చేసేశారు. ఇక ఈనెల 12న రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు తెలుస్తోంది.

## ప్రధాని, హోంమంత్రి సలహాలతో కుదేలైన రిటైల్ ఇన్వెస్టర్లు

### ఎగ్జిట్ పోల్స్ వ్యవహారంపై విచారణకు రాహుల్ డిమాండ్




వాస్తవ తెలంగాణ న్యూస్ : స్టాక్ మార్కెట్‌లో మదుపు చేసే ఐదు కోట్ల కుటుంబాలకు ప్రధాని, కేంద్ర హోంమంత్రి ఎందుకు పెట్టుబడి సలహాలు ఇచ్చారని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రశ్నించారు. వారి పని పెట్టుబడి సలహాలు ఇవ్వడమా అని ఆయన నిలదీశారు. షేర్ల విలువను తారుమారు చేసిన ఆరోపణలపై సెబీ దర్యాప్తును ఎదుర్కొంటున్న బిజినెస్ గ్రూప్‌నకు చెందిన మీడియా సంస్థలకు ఇచ్చిన పలు ఇంటర్వ్యూల్లోనే ఎందుకు వీరు పెట్టుబడి సలహాలను ఇచ్చారని ప్రశ్నించారు. తప్పుడు ఎగ్జిట్ పోల్ ఫలితాలు ఇచ్చిన వారికి, బీజేపీకీ, ఐదు కోట్ల వేతన జీవుల కష్టార్జితాన్ని కొల్లగొట్టేందుకు ఎగ్జిట్ పోల్స్‌కు ఒక్కరోజు ముందు పెట్టుబడి పెట్టిన విదేశీ ఇన్వెస్టర్ల మధ్య ఉన్న సంబంధం ఏంటని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)చే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. దీని వెనుక భారీ కుట్ర, కుంభకోణం ఉందని అన్నారు. షేర్లు కొనాలని ప్రధాని, కేంద్ర హోంమంత్రి సూచనలతో పెట్టుబడిన పెట్టిన భారత రిటైల్ ఇన్వెస్టర్ల వేలాది కోట్ల రూపాయల సొమ్మును కొందరు కాజేశారని ఆరోపించారు. ఈ మొత్తం వ్యవహారంపై విచారన జరిపించాలని తాము డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఇది అదానీ అంశంతో ముడిపడిన నిగూఢ అంశమని, ఇందులో ప్రధాని, కేంద్ర హోంమంత్రి నేరుగా జోక్యం చేసుకున్నారని ఆరోపించారు. ఐబీ నివేదికలు, పార్టీ వర్గాల సమాచారం ఆధారంగా ఎన్నికల ఫలితాలపై వీరికి ఓ అంచనా ఉంటుందని, అయితే ఈ డేటా ఆధారంగా షేర్లు కొనాలని రిటైల్ ఇన్వెస్టర్లకు ఓ ప్రధాని సలహా ఇవ్వడం దేశంలో ఇంతవరకూ ఎన్నడూ జరగలేదని రాహుల్ గాంధీ గుర్తుచేశారు. స్టాక్ మార్కెట్‌పై ఓ ప్రధాని ఎన్నడూ వ్యాఖ్యలు చేయలేదని, కానీ ప్రధాని తొలిసారిగా పలుమార్లు స్టాక్ మార్కెట్ పెరుగుతుందని ఎన్నో సందర్భాల్లో చెప్పారని తెలిపారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తప్పని ప్రధానికి సమాచారం ఉందని, అసలేం జరగుతుందనేది ఐబీ డేటా, పార్టీ గణాంకాలు ఆధారంగా ఆయనకు తెలుసని రాహుల్ పేర్కొన్నారు.

# ఏనుగు సుదర్శన్ రెడ్డికి

## శుభాకాంక్షలు తెలిపిన ఆకుల మహేందర్





ఉప్పల్, జూన్ 6( వాస్తవ తెలంగాణ ): మేడ్చల్ నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గురువారం తన చిన్ననాటి మిత్రుడు ఉప్పల్ సహాయ ఫౌండేషన్ చైర్మన్ ఆకుల మహేందర్ తన మిత్ర బృందంతో వెళ్లి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెట్ట కిషోర్, సుక్క కిరణ్, భాషపల్లి నిరంజన్ చారి, కడిగే శేఖర్, ఏమాండ్ల రాంరెడ్డి తదితరులు పాల్గొని సుదర్శన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మల్కాజ్ గిరి పార్లమెంట్ ఎంపీగా గెలుపొందిన ఈటల రాజేందర్ కి శుభాకాంక్షలు తెలియజేసిన కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు







**-డివిజన్ బిజెపి అధ్యక్షులు బండారు వెంకట్రావు ఆధ్వర్యంలో**

రామంతపూర్, జూన్ 6( వాస్తవ తెలంగాణ ):లోక్ సభ ఎన్నికలలో మల్కాజ్ గిరి పార్లమెంట్ బిజెపి ఎంపీగా 3.90 లక్షల పై చిలుకు మెజారిటీతో గెలుపొందిన ఈటెల రాజేందర్, ఆయన సతీమణి ఈటెల జమున లకు రామంతపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు బండారు వెంకటరావు ఆధ్వర్యంలో రామంతపూర్ డివిజన్ కార్యకర్తలతో ఈటెల రాజేందర్ షామీర్పేట నివాసంలో రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ రాష్ట్ర నాయకులు ముత్తినేని జగదీశ్వర్ , రేవు నరసింహ కురుమ, రామంతపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శులు సంకూరి కుమారస్వామి, వులు గొండ నారాయణ దాస్, కందకట్ల దయానంద రెడ్డి, వేముల తిరుపతయ్య, దామోదర కామేష్,శైలేందర్, దేవా,అల్లాడి నిరంజన్ గౌడ్, వంగాల సంతోష్ గుప్తా, పడిగం నగేష్, తమ్మలి రవి, మహిళా నాయకురాలు తాళ్ల మంగ గౌడ్, అంబటి భాగ్యలక్ష్మి, అరుణ, వీణ ,సుధా తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉప్పల్ కాలభైరవ స్వామి ఆలయంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పూజలు

ఉప్పల్, జూన్ 6 ( వాస్తవ తెలంగాణ ):ఉప్పల్ భగాయత్ లోని కాలభైరవ స్వామి గురువారం ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి స్వామివారి పూజలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ







కాలభైరవ స్వామి ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని కోరినట్లు ఆయన తెలిపారు. కాలభైరవ స్వామిని పూజిస్తే కోరిన కోరికలు నెరవేరుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కాలభైరవ స్వామి కమిటీ షామీర్పేట వినోద్ రెడ్డి, కంచమీది శివయ్య, ఉపేందర్, భాషపల్లి నిరంజన్ చారి, ఉప్పల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆకుల మహేందర్, జెట్ట కిశోర్, సుక్క కిరణ్, భాషపల్లి నిరంజన్ చారి, కాడిగే శేఖర్, ఏమండ్ల రాం రెడ్డి, అలెగ్జాండర్, గౌరిగే ఐలేష్, సురేష్, కార్యకర్తలు అభిమానులు

# ఉప్పల్ శ్రీ శివశంకర మహమ్మాయి

## దేవాలయంలో ప్రత్యేక పూజలు,అన్న ప్రసాద వితరణ





ఉప్పల్, జూన్ 6( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్లోని శ్రీ శివశంకర మహమ్మాయి దేవాలయంలో వైశాఖ మాస అమావాస్య సందర్భంగా శ్రీ మహమ్మాయి దేవి ప్రత్యేక అలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ సభ్యులు ఉప్పోజి బలవంత చారి,బిక్ష పతి,రాజు గోపాల్ చారి,పల్లెర్ల గోపి,చోల్లేటి బ్రహ్మ చారి,శ్రీనివాస్,శ్రీధర్,రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షులు లాలుకోట వెంకటా చారి, గౌతమ్,శామిర్ పేట హనుమంతు రెడ్డి,పి.రామేశ్, మామిడ్ల బాల్ రాజు, సురేష్,నర్సింహ చారి,మహేష్ చారి,ప్రకాశ్, ఎసురి యాదగిరి,బట్కురి వెంకటేశ్,బజారు వేణు గౌడ్, అనిల్ రెడ్డి,రాం ప్రకాష్,రాజు ,తురయి దాస్,రమేష్ చారి,గుముడెల్లి క్రిష్ణ,సంతొష్,సాయి,నర్సింగ్ రావు,మల్లేశ్,సుత్తి రెడ్డి,పాపయ్య గౌడ్,శివ కుమార్,ముదిగొండ రావి, అంజిరెడ్డి,కృష్ణ,చారి,శ్రీనివాస్ రావు, బాల్ రాజు, కృష్ణ,మొహన్,క్రిష్ణ రెడ్డి,పసుపు నెటి రమేష్,పవన్ కుమార్,వెంకటేశ్,భవాని శంకర్,సాయిరాం,సంతోష్,తదితర భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# ఎంపీ ఈటల రాజేందర్ సమక్షంలో బిజెపిలో చేరిన బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు

-ఉప్పల్ నియోజకవర్గం బిజెపి కన్వీనర్ దేవ సాని బాలచందర్





**ఆధ్వర్యంలో ఈటలకు శుభాకాంక్షలు తెలిపిన నేతలు**

చిలుకానగర్, జూన్ 6 ( వాస్తవ తెలంగాణ ):తెలంగాణ ఉద్యమ నాయకుడు బడుగు బలహీన వర్గాల గొంతుక, భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆశీస్సులతో 2024 పార్లమెంటు ఎన్నికల్లో మల్కాజ్గిరి నియోజకవర్గం నుండి ఈటెల రాజేందర్ 3,91,475 ఓట్లతో భారీ విజయం సాధించిన సందర్భంగా ఉప్పల్ కన్వీనర్ దేవసాని బాలచందర్ ఆధ్వర్యంలో పలు డివిజన్ల నాయకులు, కార్యకర్తలతో పెద్ద సంఖ్యలో గురువారం భారీ కన్వాయి తో ఎంపీ ఈటెల రాజేందర్ ని వారి నివాసంలో కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శు భాకాంక్షలు తెలియచేయడం జరిగినది. ఈ సందర్భంగా చిలుకా నగర్ బిజెపి డివిజన్ ప్రధాన కార్యదర్శి సంఘీ స్వామి యాదవ్ ఆధ్వర్యంలో పలువురు నాయకులను ఎంపీ ఈటల రాజేందర్ పార్టీ కండువా వేసి బీజేపీలోకి ఆహ్వానించడం జరిగింది. వాసు, పాండుచారి, ఉపేందర్ రెడ్డి, నితీష్ జైన్ లతోపాటు బి ఆర్ ఎస్ నుండి కె .రామచందర్, కాంగ్రెస్ పార్టీ నుంచి మల్లేష్ ముదిరాజ్ తదితరులు బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పాల్వంచ విట్టల్, శామీర్పేట్ చంద్రయ్య, బసాపతి చంద్రశేఖర్, ఆలే నరేందర్, దర్గా కృష్ణ, ముత్యాల కృష్ణారెడ్డి, తాటికంటి కిరణ్, లావణ్య, మమత మాధవి, కిషన్ నవీన్, సిహెచ్ బ్రహ్మచారి, అరుణ్ కే లక్ష్మణ్ రవీందర్ ముదిరాజ్ లక్ష్మణ్ ముదిరాజ్ ప్రసాద్ సిహెచ్ గోపి మోహన్ వై శ్రీనివాస్ శ్రీశైలం శ్రీకాంత్ మహేష్ మదన్ పండు శ్రీరామ్ అభినష్ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయించాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి చైతన్య నగర్ బస్తీ వాసుల వినతి





ఉప్పల్,జూన్ 6 ( వాస్తవ తెలంగాణ ):హెచ్.బి కాలనీ మీర్పేట్ ,చైతన్యనగర్ స్లమ్ డెవలప్మెంట్ అసోసియేషన్ ప్రతినిధులు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి ని గురువారం కలిసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లగురించి వారి సమస్యలను ఎమ్మెల్యే కు తెలియజేసి వినతి పత్రం అందజేశారు .చైతన్య నగర్ బస్తీవాసులు గత 60 యేండ్ల నుండి అక్కడే నివాసం ఏర్పాటుచేసుకుని జీవనం సాగిస్తున్నామని, అ స్థలం లో ఇప్పుడు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిఉన్నాయని ,ప్రస్తుతం 50 కుటుంబాలు సొంత ఇల్లు లేక అద్దెఇండ్లలో ఉంటూ కిరాయి కట్టలేక ఇబ్బంది పడుతున్నామని , 50 కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయించాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి తమ సమస్యలపై సంబందిత అధికారులతో మాట్లాడి మీకు న్యాయం జరిగేలా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు వన్నె జంబు ,ఉపాధ్యక్షులు శాంతాల నరసింహ ,ప్రధాన కార్యదర్శి ఎల్లప్ప ,నాగరాజ ,మహేష్ ,శివయ్య ,బుజ్జి ,పోచమ్మ ,కన్నెమ్మ ,జ్యోతి ,మునెమ్మ ,వెంకట రాణి ,నాగమ్మ ,రాణి తదితరులు పాల్గోన్నారు.

# కూసుమంచిలో బడిబాట కార్యక్రమం



కూసుమంచి వాస్తవ తెలంగాణ: కూసుమంచిలో బడిబాట కూస- ుమంచి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలను పెంచేందుకు విద్యాశాఖ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించింది. బడి ఈడు పిల్లలు, ఐదేండ్లు నిండిన వారు, బడి బయటి పిల్లలు, మధ్యలో బడి మానేసిన వారిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరాస్వామి విజ్ఞప్తి చేశారు

# సీఎం సహాయనిధి రూ. 2,50.00 లక్షల ఎల్ ఓ సి అందజేసిన ఉప్పల్ కాంగ్రెస్ ఇన్ చార్జి పరమేశ్వర్ రెడ్డి







ఉప్పల్, జూన్ 6 ( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఉప్పల్ డివిజన్ గణేష్ నగర్ కు సంబంధించిన జే. రాజలక్ష్మి అనారోగ్య సమస్యతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స చేయించాలని తెలియజేయడంతో అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి పథకం కింద ఎల్ ఓ సి ద్వారా రూ. 2,50,000 లు మంజూరు చేయించి, ఎల్ఓసి పత్రాన్ని వారి కుటుంబ సభ్యులకు ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధికి పేదలు మధ్యతరగతి ప్రజలు దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ మంజూరు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలని సూచించారు. అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ సహాయం కోసం తన వద్దకు వచ్చిన ప్రతి ఒక్కరికి సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో సుంకు శేఖర్ రెడ్డి ,సల్ల ప్రభాకర్ రెడ్డి ,ప్రేమ్ గౌడ్ ,ప్రణయ్

# ఏకరూప దుస్తుల్ని అందించాలి ! జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ !!

వాస్తవ తెలంగాణ /హవేలిఘనాపూర్ :స్థానిక హవేలీ ఘనపూర్ మండలంలోని ఫరీద్ పూర్ గ్రామంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏకరూప దుస్తుల కుట్టు కేంద్రాన్ని పనిని మహిళా సంఘాలకు అప్పగించే ఉద్దేశం మహిళ సాధికారత అన్నారు. మహిళా సాధికారతతోనే సమానత్వం సాధ్యమైతుందన్నారు.జిల్లాలో పాఠశాలల్లో విద్యార్థులకు స్కూల్



గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలు పునః ప్రారంభానికి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులందరికీ ఏకరూప దుస్తులు అందించాలని అధికారులను ఆదేశించారు. ఏకరూప దుస్తుల కుట్టు యూనిఫాంలు పాఠశాల ప్రారంభించే లోపు జూన్ 12వ తేదీలోపు అందించాలని ,ఏకరూప దుస్తుల కుట్టు పనిలో నాణ్యత ప్రమాణాల పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నారాయణ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ లో స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం



ఆర్మూర్ జూన్ 06, వాస్తవ తెలంగాణ న్యూస్ :ఆర్మూర్ మున్సిపల్ పట్టణంలో కొత్త బస్టాండ్ ఎదురుగా స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో ఆర్టీవో ఎం వి ఐ వివేకానంద రెడ్డి, ఆర్మూర్ పోలీస్ సిఐ రవికుమార్, ఎస్సై అశోక్ , ఎస్సై గంగాధర్, ఆర్మూర్ ట్రాఫిక్ సిఐ రమేష్, పోలీస్ అధికారులు, ట్రాఫిక్ అధికారులు ఆధ్వర్యంలో టు వీలర్ త్రీ వీలర్స్ వెహికిళ్లకు నంబర్ ప్లేట్, హెల్మెట్, లైసెన్స్ బండి పేపర్స్, లేకున్నా డ్రింక్ చేసి డ్రైవింగ్ చేసిన చిన్నపిల్లలు డ్రైవింగ్ చేసిన ప్రతి ఒక్క బండిని ఆపి పెనాల్టీ వేస్తూ ఏమీ లేనిచో బండ్లు సీల్ చేయడం

# పేద కుటుంబానికి అండగా నిలిచిన వాట్సాప్ గ్రూప్ సభ్యులు



వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి :లాలాపేట్ కి చెందిన 30 సంవత్సరాల యువకుడు కే. శ్రీను గత నెల 25వ తేదీన గుండెపోటుతో మరణించడం జరిగింది. బాధితుడు శ్రీను కి తండ్రి లేడు, ఇంట్లో తల్లి ఇద్దరు అక్కలకు శ్రీనునే ఆధారం, గత నెల 25వ తేదీన శ్రీను చనిపోవడంతో కుటుంబ సభ్యులు ఆర్థిక ఇబ్బందులతో బంధువులు స్నేహితుల సహాయం దహన సంస్కారాలు నిర్వహించారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల దశదినకర్మ కార్యక్రమం జరుపుటకు, ఇంట్లో నిత్యవసరాలు వస్తువులు కొనలేని పరిస్థితి ఉందని మానవసేవే మాధవసేవ ప్రతినిధి ఉదారి సత్యనారాయణ యాదవ్ ను శ్రీను కుటుంబ సభ్యులు సంప్రదించడంతో, సదర విషయాన్ని గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజుకు తెలియజేయడంతో గ్రూప్ సభ్యులతో చర్చించి 14 మంది గ్రూప్ సభ్యుల సహకారంతో గురువారం శ్రీను సోదరి మమతాకు పదివేల రూపాయల చెక్కును అందజేయడం జరిగింది. క్లిష్ట పరిస్థితిలో తమకు అండగా నిలబడ్డ మానవసేవే మాధవసేవ గ్రూప్ సభ్యులకు శ్రీను కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు . కార్యక్రమంలో మానవసేవే మాధవసేవ గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజు, ఉదారి సత్యనారాయణ యాదవ్, సిరిగిరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# పాలకులను నిలదీసేలా యువత ఉండాలి




## – గుమ్మడి నరసయ్య, మాజీ ఎమ్మెల్యే

కూసుమంచి వాస్తవ తెలంగాణ న్యూస్: పాలకులను నిలదీసేలా యువత ఉండాలి యువత అంటే పాలకులను ప్రశ్నించే వాళ్ళుగా ఉండాలే గానీ, బానిసలుగా ఉండొద్దని మాజీ ఎం.ఎల్.ఎ గుమ్మడి నరసయ్య పిలుపునిచ్చారు. గురువారం కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామం శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్ లో ప్రగతిశీల యువజన సంఘం (పి.వై.ఎల్) జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు జరిగాయి. తొలుత సంఘం బిగిపిడికిలి జెండాను అధ్యక్షులు ప్రేమ్ సింగ్ ఆవిష్కరణ చేయగా, సంఘం కార్యదర్శి ఎన్ వి రాకేష్ అమరులకు సంతాపం ప్రవేశ పెట్టగా, రెండు నిమిషాలు నివాళి అర్పించారు. సభలో గుమ్మడి నరసయ్య ప్రారంభ ఉపన్యాసం చేశారు. రాజకీయాలు కులం, మతం చుట్టూ తిప్పుతూ, యువతకి ఉపాధి అవకాశాలు మరిశారన్నారు. 2013 లో 2.1 శాతం ఉన్న నిరుద్యోగం 8.1 శాతంకి పెరిగిందన్నారు. జిల్లాలో అనేక ఖనిజ సంపదలు ఉన్నా, యువతకి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించలేదని అన్నారు. ప్రజా ప్రతినిదులు అంటే ఇపుడు అర్థం మారిందని, దోచుకోవడం, భూతులు మాట్లాడటమే రాజకీయం అయిందన్నారు. ఈ పరిస్థితిని యువత మార్చాలని పిలుపునిచ్చారు. అనంతరం పి.వై.ఎల్ రాష్ట్ర అధ్యక్షులు కె.ఎస్ ప్రదీప్ " యువత – కర్తవ్యాలు" అంశాన్ని బోధించారు. దేశంలో రాష్ట్రంలో నిరుద్యోగం నివురు గప్పిన నిప్పులా మారిందన్నారు. యువత దిన దిన గండం నూరేళ్ళ ఆయుష్ లా మారిందన్నారు. ఉద్యోగాల భర్తీకి క్యాలెండర్ ఏ ప్ర విడుదల చేయట్లేదని అన్నారు. ఉద్యోగ ఉపాధి కోసం యువత పోరాడాలన్నారు. అనంతరం జీవ పరిణామం క్లాస్ ను పి.వై.ఎల్ మాజీ కార్యదర్శి సి.వై పుల్లయ్య బోధించారు. ముగింపు ఉపన్యాసం మాస్ లైన్ పార్టీ జిల్లా సెక్రటేరియట్ సభ్యులు కామ్రేడ్ ఆవుల అశోక్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి టి.ఝాన్సీ పి వై ఎల్ సహాయ కార్యదర్శి భరత్ మోహన్ రెడ్డి ఉపాధ్యక్షులు మందా సురేష్ కోశాధికారి సంఘం అరుణ్ కుమార్ సంఘ నాయకులు కామేష్ చందు మామిడాల వెంకటేశు పరికపెల్లి మధు సంపత్ రవీందర్ శివలాల్ చల్లా రాజు కనకరాజు సక్రాం తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ కుటుంబంలో మెరిసిన ఆణిముత్యం బండపల్లి నేహా రెడ్డి.



రాయచోటి, వాస్తవ తెలంగాణ, జూన్ 6:నీట్ యూజీ (ఎంబీబీఎస్) 2024 ఫలితాలలో అన్నమయ్య జిల్లా, రామాపురం మండలం, నల్లగుట్టపల్లి గ్రామం కస్పాకు చెందిన బండపల్లి శ్రీరాములు రెడ్డి (రిటైర్డ్ హెడ్ మాస్టర్) మనమరాలు, అన్నమయ్య జిల్లా, లక్కిరెడ్డిపల్లి మండలం, చౌటపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న బండపల్లి మధుసూదన్ రెడ్డి కుమార్తె బండపల్లి నేహా రెడ్డి 720 మార్కులకు 670 మార్కులు సాధించి నీట్ యూజీ (ఎంబీబీఎస్) 2024 ఫలితాలలో ఆలిండియా ఈ డబ్ల్యూ ఎస్ కోటలో 1651 వ ర్యాంక్ సాధించింది.ఈమె తల్లి బండపల్లి మేఘన హౌస్ వైఫ్.హా విజయవాడలోని శ్రీగోస్ లైట్స్ కాలేజీలో లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకుని కృషి పట్టుదలతో 670 మార్కులు సాధించి అటు తల్లిదండ్రులు, తనకు బోధించిన ఉపాధ్యాయ బృందానికి గర్వకారణమైంది.జూన్ నెలలో జరిగే ఆల్ ఇండియా కౌన్సిలింగ్ కోటాలో (ఎయిమ్స్ కాలేజీల్లో) సీట్ సంపాదిస్తానని, ఎంబీబీఎస్ తర్వాత చిన్న పిల్లల వైద్య నిపుణురాలు అవుతానని ఆకాంక్షను వ్యక్తం చేసింది. నేహా రెడ్డి పదవ తరగతి రాయచోటి శ్రీ చైతన్య పాఠశాలలో, ఇంటర్మీడియట్ విజయవాడ శ్రీ చైతన్య గోశాల లో చదివింది.ఈ సందర్భంగా బండపల్లి నేహా రెడ్డి ని, ఆమె తల్లిదండ్రులను శ్రీ చైతన్య విద్యాసంస్థల సిబ్బంది, పలువురు పుర ప్రముఖులు



బండపల్లి నేహా రెడ్డి

# రెగ్యులర్ చెయ్యండి ..!!

## సాయిబబా వేదన ...!

వాస్తవ తెలంగాణ/ మెదక్ టౌన్ /. మెదక్ జిల్లా కేంద్రంలో నేల కొన్న బ్యాట్మెంటన్ సింథాట్రిక్ కోర్టులో గత 14 సంవత్సరాల నుండి డే అండ్ నైట్ కోర్ట్ క్లినింగ్ మరియు ఆటగాళ్లకు కావాల్సిన ప్రాథమిక అవసరాలు క్రీడా శాఖలో అధికారి చెప్పినట్లు ప్రతి పని చేయడం గత 14 సంవత్సరాల కాలం నుండి ఇండోర్ కి సేవలు అందిస్తున్నాడు , ఈలాంటి మంచి ఉద్యోగులను రెగ్యులర్ చెయ్యాలని ఆటగాళ్లు ఆశగా ఎదురు చూస్తున్నారు ,ఈ విషయాన్ని జిల్లా క్రీడా శాఖ అధికారి స్పందించి అతనికి న్యాయం చెయ్యాలని



ప్రతి ఆటగాడి ఆవేదన మరి ఈ నిరీక్షణ ఫలించేనా .?చూడాల్సిందే

# ఆర్మూర్ లో ప్రారంభమైన బడిబాట కార్యక్రమం





ఆర్మూర్ జూన్ 6 వాస్తవ తెలంగాణ న్యూస్ : ఆర్మూర్ మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బడి బాట ప్రభుత్వ ఉత్తర్వుల ననుసరించి జిల్లా విద్యాశాఖాదికారి ఆదేశం మేరకు గురువారం రోజు అనగా 06-06-2024 నుండి 11-06-2024 వరకు ఉదయం 7:00-11:00 వరకు ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం మరియు 12-06-24 నుండి 19-06-2024 వరకు పాఠశాలల వేళలలో బడి బాట నిర్వహించాలనీ, అందులో భాగంగా గురువారం రోజు అన్ని పాఠశాలలో బడిబాట కార్యక్రమం ప్రారంభమైంది విద్యార్థులు వారి తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించాలని, ర్యాలీ నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తున్నామని. తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది

# బి ఆర్ ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ ను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్, జూన్ 6( వాస్తవ తెలంగాణ ):ఎర్రవెల్లి లోని వ్యవసాయ క్షేత్రంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి , బి ఆర్ ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ను గురువారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎమ్మెల్యే మాజీ మంత్రి మల్లారెడ్డి, మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎల్ బి నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.



# ఎంపీ ఈటల రాజేందర్ కు శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ సంపత్

ఉప్పల్, జూన్ 6( వాస్తవ తెలంగాణ ): మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులుగా భారీ మెజార్టీతో విజయం సాధించిన తెలంగాణ ఉద్యమ నేత, ఎంపీ ఈటల రాజేందర్ ను గురువారం బి జె వై ఎం రాష్ట్ర నాయకులు తెలంగాణ సంపత్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ సంపత్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన ఈటెల రాజేందర్ ను మల్కాజ్గిరి ప్రజలు అక్కున చేర్చుకున్నారని పేర్కొన్నారు. ఈటెల రాజేందర్ గెలుపు మల్కాజ్గిరి అభివృద్ధికి మలుపు అని అన్నారు. ఈటెల రాజేందర్ గెలుపుతో మల్కాజ్గిరి మరింత పురోభివృద్ధిని సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈటెల రాజేందర్ నాయకత్వంలో బిజెపిలో బీసీలకు సమన్యాయం జరుగుతుందని అన్నారు.



# ప్రైవేటు విద్యాసంస్థల విద్యా దోపిడిని అరికట్టాలి




**-అడ్మిషన్ల పేరుతో వ్యాపారం చేస్తున్న విద్యాసంస్థలపై చర్య తీసుకోవాలి.**

**-సిపిఎం మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్జమరి మల్లేశం.**

నర్సాపూర్, వాస్తవ తెలంగాణ//నూతన విద్యా సంవత్సరం మొదలు కాకముందే ప్రైవేటు స్కూల్స్, కార్పొరేట్ కాలేజీలు అడ్మిషన్ల పేరుతో విద్యా వ్యాపారని ప్రారంభం చేశారని సిపిఎం మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్జమరి మల్లేశం అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొన్ని కార్పొరేట్ విద్యాసంస్థలలో ఎల్కేజీ పిల్లలను జాయిన్ చేయాలంటే లక్ష రూపాయలు చెల్లించవలసిందేనని ఆయన పేర్కొన్నారు. గురువారం నాడు నర్సాపూర్లో పార్టీ రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా ఫీజులు పెంచుకుంటూ పోతున్నారని మండిపడ్డారు మెరుగైన ఉచిత విద్య ఎస్సి, ఎస్టీ, బీసీ ,మైనార్టీ పేదల విద్యార్థులకు సీట్లు కేటాయించాలని ఉన్నప్పటికీ ఎక్కడ అమలు కావట్లేదని గుర్తు చేశారు. జిల్లాలోఅనేక మంది పేద కుటుంబాల తల్లిదండ్రులు తమ పిల్లల విద్య కోసం తాహతుకు మించి ఖర్చు చేస్తూ అప్పులు చేస్తూ పిల్లల్ని చదివిస్తున్నారని ఆయన అన్నారు. ఫీజుల దోపిడీపై విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఇదో వ్యాపారంగా ప్రైవేటు విద్యాసంస్థల యజమానులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న తీరును తప్పుపట్టారు .ప్రభుత్వ పాఠశాలలు విద్యా ప్రమాణాలతో అద్భుతంగా పనిచేసేలా ప్రోత్సహించాల్సిన ప్రభుత్వం కార్పొరేట్ విద్యాసంస్థలను ప్రోత్సహించే విధంగా చర్యలకు పాటుపడడం దుర్మార్గమన్నారు. ప్రస్తుతం అనేక ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు లేవు బాలికలకు టాయిలెట్లు లేవు, ఉన్న నీటి వసతి లేదు ,వాటిని రోజు శుభ్రం చేసేవారు లేనన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎవ్వరు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపిస్తారని ప్రశ్నించారు. ఇప్పటికీ ప్రభుత్వ విద్యాసంస్థల్లో పనిచేసే టీచర్లు అందరూ అత్యంత ప్రతిభ కలిగిన వారే ఉన్నారన్నారు. ఇదంతా తమ ప్రతిభతో రాష్ట్రస్థాయి నియామక పరీక్షల్లో ఉత్తీర్ణులై ఎన్నికైన వారే ప్రభుత్వ విధానాలే ప్రభుత్వ విద్యాలయాల్లో బోధనలను విద్యాశాఖ అధికారుల సంబంధిత నిర్ణయాల వల్ల టీచర్లు స్వేచ్ఛగా చదువు చెప్పలేకపోతున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం విద్యా వ్యాపారాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వారిగా సభ్యులు కె. నరసమ్మ, జిల్లా కార్యవర్గ సభ్యుడు కడారి నాగరాజు, డి .మల్లేశం, సంతోష్, వాసు, దాసు, శేఖర్, రాములు, శుకూర్, శంకరయ్య, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# "సెక్యూరిటీ ఫీల్డ్ ఆఫీసర్ కి న్యాయం చేసిన"




**బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్.**

కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ :మియాపూర్ ఎక్స్ రోడ్ పరిధిలోని "పల్కో సెక్యూరిటీస్ ఆఫీస్ " ఫీల్డ్ ఆఫీసర్ ప్రతాప్ గా గత కొన్ని సంవత్సరాల నుంచి పని చేస్తున్నా... సెక్యూరిటీ కార్మికుడు... ప్రతాప్ ఫీల్డ్ ఆఫీసర్ కొన్ని అనువార్య కారణాలవల్ల డ్యూటీ మానేయడం జరిగింది... సెక్యూరిటీ ఫీల్డ్ ఆఫీసర్ ప్రతాప్ కు రావలసిన గత మార్చ్, ఏప్రిల్ గత రెండు నెలల వేత్తనం ఇవ్వాల్సి ఉండగా పల్కో సెక్యూరిటీ ఆఫీస్, వేత్తనం ఇవ్వకుండా దుర్భాషలాడి ఫీల్డ్ ఆఫీసర్ ప్రతాప్ ను బెదిరించి పంపించేవాడు. ఆ సెక్యూరిటీ ఫీల్డ్ ఆఫీసర్ ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి మిత్రులు ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ కార్యాలయం వద్దకు వెళ్లి సెక్యూరిటీ ప్రతాప్ ఫీల్డ్ ఆఫీసర్ కి జరిగిన అన్యాయం గురించి చెప్పారు, ఆ తర్వాత వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవిసింగ్ హుటాహుటిన సెక్యూరిటీ పాల్కో సెక్యూరిటీస్ ఆఫీస్ దగ్గరికి వెళ్లి సెక్యూరిటీ ఫీల్డ్ ఆఫీసర్ కు మార్చ్, ఏప్రిల్, రెండు నెలల వేత్తనం రావాల్సి ఉండగా వెంటనే మాట్లాడి, సెక్యూరిటీ ప్రతాప్ ఫీల్డ్ ఆఫీసర్ కు రావాల్సిన వేత్తనం ఇప్పించడం జరిగింది... ప్రతాప్ ఫీల్డ్ ఆఫీసర్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# చనిపోయిన కార్మికుల కుటుంబా లక్ష రూపాయలు అర్థిక సహాయం

**బి ఆర్ టి యు కృషి ఫలితంగా చెక్కు అందజేసిన కార్మిక శాఖ**

మేడ్చల్ వాస్తవ తెలంగాణ :మేడ్చల్ లోని సీల ఫోమ్ కంపెనీలో పనీ చెస్ మేడ్చల్ పట్టణానికి చెందిన కె.శంకర్,అత్వెల్లి కి చెందిన హమ్మద్ బేగం లు ఇటీవల చనిపోవడం జరిగింది.వారి కుటుంబాన్ని ఆధుకోవడంలో భాగంగా కార్మిక సంక్షేమ నిధి నుండీ మరణ ప్రయోజన పథకం ద్వార యూనియన్ అధ్యక్షుడు ఎస్.ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి సీరాజుద్దీన్ లు మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లో ధరకాస్తు పెట్టించి అర్థిక ప్రయోజనం వచ్చే వరకు క్రుషి చేయడం జరిగింది.నేడు అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ లేబర్ శ్రీ ఎం.యాదయ్య. చేతుల మీదుగ చెక్కులు అందజేయడం జరిగింది.ఈ సందర్బంగా యూనియన్ అధ్యక్షుడు ప్రభాకర్ మాట్లాడుతు కార్మిక శాఖాధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.దీనికి సహకరించిన యూనియన్ అధ్యక్షుడు మర్రి రాజశేఖర్ రెడ్డి కి.సలహా పి.నారాయణ కృతజ్ఞతలు తెలిపారు



# రాష్ట బిజేపి నాయకులు సుదర్శన్ రెడ్డి కీ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపినా చైర్మెన్ చంద్రారెడ్డి నాగారం.





కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్ :మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ.మేడ్చల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పోటీ చేసినా మరియు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఘట్కేసర్ ఎంపిపి, ఏనుగు సుదర్శన్ రెడ్డి పుట్టినరోజు సంధర్భంగా మేడ్చల్ జిల్లా బిజేపి నాయకులు నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి కేక్ కట్ చేసి శాలువతో సత్కరించి ,పులా పుష్ప గుచ్చాం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్,యువ నాయకులు కౌకుట్ల రాహుల్ రెడ్డి ,వెంకటేశ్వరరావు, జంగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఆనంద్, బిజెపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :సంగారెడ్డి పట్టణంలోని దినసరి కూలీలకు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అధ్యక్షుడు పాంపాటి కృష్ణమూర్తి మాట్లాడుతూ పేదలకు కడుపునిండా భోజనం పెట్టినందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉన్నవారు ఎప్పుడు పేదవారికి కొంచమైనా సాయం చేయాలని వీలైనంత పని లేని వారికి కనీసం అన్నదానం చేసినట్లయితే ఆ దేవుడు మనలను ఆశీర్వదిస్తాడని ఆయన తెలిపారు. భోజనం చేసిన పేద కూలీలు అందరూ జ్ఞాపకార్థం చేసుకొని మన పేరును పదిమందికి చెప్పుకుంటారని తెలిపారు. అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని పెద్దలు చెప్పినది నిజమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కోశాధికారి పుల్లూరు ప్రకాష్ నాయకులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి పట్టణంలో బడిబాట కార్యక్రమం.




సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి పట్టణంలో మున్సిపాలిటీలోని కల్వకుంట ప్రాంతంలో మొదటి రోజు బడిబాట కార్యక్రమాన్ని గురువారం పాఠశాల సిబ్బంది నిర్వహించారు. ఈ సమావేశానికి సీఆర్పీ దత్తు హాజరై మాట్లాడుతూ. 6 నుండి 14 సంవత్సరాల లోపు పిల్లలందరినీ పాఠశాలలలో చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంజులవాని ఉపాధ్యాయులు అనిత, విద్యార్థులు పాల్గొన్నారు.

# తూప్రాన్ లో సమర్థవంతంగా నిర్వహిస్తున్న అమావాస్య అన్నదానం



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : పేదల ఆకలి తీరుస్తున్న అమావాస్య అన్నదానం ఐ వి ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని ముఖ్య కేంద్రాలలో పట్టణాలలో మున్సిపల్ లో అమావాస్య అన్నదానం సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని ఐ వి ఎఫ్ రాష్ట్ర కోశాధికారి తూప్రాన్ మున్సిపల్ కౌన్సిలర్ కొడిప్యాక నారాయణ గుప్తా తెలిపారు తూప్రాన్ మున్సిపాలిటీ కేంద్రమైన సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద చంద వీరయ్య చందా లక్ష్మణరావు పేరుతో వారి కుమారులు చంద్ర శ్రవణ్ కుమార్ చందా వికాస్ గుప్త ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం నిర్వహించడం తో ప్రజలు అన్నదానాన్ని స్వీకరిస్తున్నారని అన్నారు పూర్వీకుల పేరున ఆర్య వైశ్యులు అన్నదానం నిర్వహించడం దేశంలోనే ప్రథమమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ప్రజలు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అన్నదానం నిర్వహించిన దాత చంద వికాస్ గుప్తను నారాయణ గుప్తా శాలువతో తో సన్మానించారు ఈ కార్యక్రమంలో ఐ.వి.ఎఫ్ జిల్లా అధ్యక్షులు నర్సింలు ఐ వి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కంటాల రాజేశ్వర్ గుప్తా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కోవూరు శ్రీనివాస్ గుప్తా అమావాస్య అన్నదానం కమిటీ చైర్మన్ ఉప్పల నాగరాజు ఆర్యవైశ్య యూత్ అధ్యక్షులు దేవత శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి నేతి సాగర్ పట్టణ ఐ వి ఎఫ్ అధ్యక్షులు ఉప్పల అశోక్ గుప్త ఐవిఎఫ్ యూత్ జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ కో డి ప్యాక నాగరాజు గుప్తా వైశ్య సంఘం నాయకులు దేవత రాజుల గుప్తా,అశోక్, సంతోష్ కుమార్ మాలే కుమార్ భాస్కర్ నగేష్ చందా నారాయణ, బుక్క విజయ్. కోడి ప్యాక లక్ష్మణరావు గబ్బుల సిద్ధి రాములు గంప రఘుపతి రమేష్ పట్టణ ఆర్యవైశ్య సభ్యులు ఐవీఎస్ సభ్యులు పాల్గొన్నారు

# మట్టి మాఫియాతో అవినీతి కి పాల్పడుతున్న అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి.



**శ్రీకాంత్ రెడ్డి కాంగ్రెస్ నేత డిమాండ్.**

తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : తూప్రాన్ మున్సిపల్ పట్టణ పరిధిలో గల పదో వార్డు వెంకటాపూర్ (పి. టీ ) గ్రామ శివారులోని 213,164,165,166 ప్రభుత్వ భూములు మట్టి మాఫియా కబ్జాలకు గురై పూర్తిగా సాగుకు పని కి రాకుండా చేస్తూ వేలాది రూపాయలు లంచాల రూపంలో అధికారులకు ముట్ట చెబుతూ లక్షల రూపాయలు సంపాదిస్తున్న మట్టి మాఫియా అక్రమంగా మట్టి మాఫియాకు మండల స్థాయి అధికారులు మట్టి పర్మిషన్ లు ఇస్తూ ప్రభుత్వ భూములను మట్టి మాఫియా వ్యక్తులకు అప్పగించి ముడుపులు తీసుకుంటూ చోద్యం చూస్తున్నా అధికారులు . గ్రామస్తులు సంబంధిత రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చి ఫిర్యాదు చేసిన పేర్లు మట్టి మాఫియా వ్యక్తులకు ఫోన్ నంబర్లు ఇస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు , మాఫియా వ్యక్తులు ఇచ్చే మామూలుకు అలవాటు పడిన అధికారులు అటువైపు కూడా కన్నెత్తి చూడకపోవడం విడ్డూరం అని ప్రజలు వాపోతున్నారు.ఇప్పటికైనా తూప్రాన్ మండల స్థాయి అధికారులపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యక్షంగా ఇట్టి భూములను పరిశీలించి ఆ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ప్రభుత్వ భవనాలకు గాని క్రీడా స్థలాలకు గాని నిరుపేదలకు ఇళ్ల స్థలాలను గాని కేటాయించాలని గ్రామ ప్రజలు కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి కోరుతున్నారు , వెంటనే మట్టి మాఫియాను విచ్చల విడిగా ప్రభుత్వ భూముల నుండి మట్టి కొట్టుకోవడానికి పర్మిషన్ ఇచ్చిన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని పదో వర్డు ప్రజలు కోరుతున్నారు

# పర్యావరణ పరిరక్షణకు పాటుపడదాం

**తారా ప్రభుత్వ కళాశాల**




సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ : సంగారెడ్డిలో జిల్లా. సదాశివపేట ఎన్ఎస్ఎస్ విభాగాలు, ఎన్ వై కే లు, విత్ యు ఫౌండేషన్ సహకారంతో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పుర-స్కరించుకొని హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు. తమ కళాశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా వివిధ రకాలైన మొక్కలను నాటడం జరిగిందని, మొక్కలు వాతావరణంలోని ప్రమాదకరమైన కార్బన్డయాక్సైడ్ వంటి వాయువులను పిలుచుకొని, జీవరాశికి కావలసిన ఆక్సిజన్ ను అందిస్తాయని ప్రతి ఒక్కరు కనీసం సంవత్సరంలో ఒక మొక్క నైనా నాటి దానిని పరిరక్షించడం వృత్తిగా పెట్టుకోవాలని తెలిపినారు. చెట్లు పర్యావరణ పరిరక్షణలో ప్రధాన పాత్రను వహిస్తాయని, ప్రపంచంలో ఆధునికీకరణ, నగరీకరణ పేరుతో మానవుడు అడవులను నరికి వేయడం చాలా ఆందోళనకరమని, ఇది భూమిపై వేడి తాపాన్ని పెంచి, గ్లోబల్ వార్మింగ్ కు కారణం అవుతుందని, ఇది అదే విధంగా కొనసాగితే భవిష్యత్తు తరాల మనుగడమే ప్రశ్నార్థకంగా మారుతుందని తెలిపినారు. కావున పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ చెట్లను పెంచడంలో భాగం పంచుకోవాలని, చెట్లు మానవుడికి అన్ని రకాలుగా ఉపయోగపడుతున్నాయని, అటువంటి చెట్లను నరికి వే-యకుండా ప్రతి ఒక్కరూ అడవుల పెంపకాన్ని ప్రోత్సహించాలని ,అప్పుడే ఈ భూమిపై జీవరాశి మనుగడకు అవకాశం ఉంటుందని తెలిపినారు. తమ కళాశాలలో ఈరోజు నిర్వహించిన హరితహారం కార్యక్రమానికి కావలసిన చెట్లను హైదరాబాదు కేంద్రంగా పనిచేస-్తున్న విత్ యు ఫౌండేషన్ సమకూర్చిందని, తాము ఫౌండేషన్ సహకారంతో ప్రతి నెల కనీసం 1500 రూపాయల విలువ కలిగిన చెట్లను నాటడం విధిగా పెట్టుకున్నామని, ప్రధానంగా తమ కళాశాల తరఫున విత్ యు ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశం, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ పద్మజ, కళాశాల బోధన మరియు బోదనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రండి మన పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పిద్దాం..



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ జిల్లా తూప్రాన్ మండలం నాగులపల్లి గ్రామంలో నాణ్యమైన విద్య అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని నాగులపల్లి గ్రామంలో తూప్రాన్ మండల నోడల్ అధికారి పార్వతీ సత్యనారాయణ బడిబాట కరపత్రాన్ని విడుదల చేస మొదటి రోజు నిర్వహించినటువంటి ప్రొఫెసర్ జయ శంకర్ బడిబట కార్యక్రమన్ని గురువారం రోజున ఏఏపిసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తున్నామని , ఇంటింటికి తిరిగి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు, పిల్లలకు నాణ్యమైన విద్య అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటేనే ఉన్నతమైన చదువులు చదివి ఉన్నతమైన ఉద్యోగాలు చేస్తారని మన పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేరిపిద్దాం వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దాం అని ప్రధానోపాధ్యాయులు కోటి నర్సింగరావు పేర్కొన్నారు , ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ కమల, ప్రధానోపాధ్యాయులు కోటి నర్సింగరావు, ఉపాధ్యాయులు లక్ష్మారెడ్డి, యశోద, సుజాత, జ్యోతి, గ్రామ కార్యదర్శి సంతోష్, గ్రామ పెద్దలు అబ్బూరి బాలేష్ , దుర్గయ్య, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు

# ప్రత్యేక అలంకరణ తో భక్తుల కోసం శ్రీ నల్లపోచమ్మ అమ్మవారు



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూన్ 06 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్ :సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం పరిధిలో బోరంచ గ్రామ శివారులో మంజీర నది ఒడ్డున అతి పూరితమైన ప్రసిద్ధి చెందిన శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి ఏడు వారాలు మహెూత్సవం సందర్భంగా ఈ రోజు నాలుగోవ గురువారం శ్రీ నల్లపోచమ్మ అమ్మవారికి ఆలయ అర్చకులు శ్రీకాంత్ స్వామి అమ్మవారికి పంచామృతాలు, గంగాజలంతో అభిషేకం, కుంకుమా-ర్చన పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి నుదుట పసుపు కుంకుమ తిలకం దిద్ది పట్టువస్త్రాలు సమర్పించి,పలు ద్రవ్యాలు వివిధ రకాల సుగంధ పుష్పాలంకరణ చేశారు. తదుపరి అమ్మవారికి ఆలయ అర్చకులు శ్రీకాంత్ స్వామి అమ్మవారికి హారతి సమర్పించి నైవేద్యం నివేదన చేశారు.

# నాగల్గిద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాణిక్ రావు పటేల్ ఆధ్వర్యంలో జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ గెలుపు సంబరాలు



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూన్ 06 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్ :సంగారెడ్డి జిల్లా నాగల్ గిద్ద మండలంలో నిన్న వెలువడిన ఎన్నికల ఫలితలో జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షేట్కార్ భారీ మెజారిటీ తో గెలవడం తో ఈరోజు నాగల్గిద్దా మండల్ కేంద్రంలో మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాణిక్ రావు పటేల్ ఆధ్వర్యంలో లో బాణా సంచాలు కాల్చి పెద్ద ఎత్తునా సంబరాలు చేసుకున్నారు ఈ కార్యక్రమం లో %జూఖఎం% చైర్మన్ శ్రీకాంత్,ఎంపీటీసీ పండరి నాథ్, సంజీవ్ పాటిల్.మాజీ సర్పంచ్ బస్వారాజ్, శాంతయ్య స్వామి.సంతోష్ పటేల్, సోపాన్ రావు పటేల్,విజయ్ కుమార్ స్వామి, ఓంకార్ స్వామి, సచిన్ పాటిల్.అనిల్ పాటిల్. రహీం.అమరేష్.మల్లికార్జున స్వామి.ఓంకార్.చెందు బరమశెట్టి.రాజు కోటే.గణపతి.బాబూరావు.నాందేవ్ .సుభాష్ . మరియూ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు కలరు

# జహీరాబాద్ ఎంపీ కు శుభాకాంక్షలు తెలిపిన ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూన్ 06 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్ :

దేశం వ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షేట్కార్ గెలుపు పోందిన సందర్భంగా గురువారం హైదరాబాద్ స్వగృహంలో నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవ్ రెడ్డి మరియు డీసీసీ ప్రధాన కార్యదర్శి పి చంద్రశేఖరరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎంపీ సురేష్ షేట్కార్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎంపీ సురేష్ షెట్కార్ మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించిన ఖేడ్ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు అభిమానులకు ప్రతి ఒక ఓటర్లకు

# రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రిని కలిసిన డిసిసిబి చైర్మన్.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర రాజనర్సింహను ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ గురువారం సంగారెడ్డి లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి గారికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దేవేందర్ శాఖ పరమైన అంశాలను మంత్రితో చర్చించారు. రైతులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించాలని, సకాలంలో రైతులకు రుణాలు అందించాలని చైర్మన్ దేవేందర్ కు మంత్రి దామోదర రాజనర్సింహ సూచించారు. రైతులకు శాఖపరమైన ఇబ్బందులు ఏవి కలవకుండా చూడాలని చిట్టి దేవేందర్ కు సూచించారు.

# పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం మారపల్లి గ్రామంలో నాణ్యమైన విద్య అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని. కొండాపూర్ ఎంఈఓ భీమ్ సింగ్ అన్నారు. కొండాపూర్ మండలం మారేపల్లి గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంజీవరావు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బసవయ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పిల్లలు గవర్నమెంట్ పాఠశాలలో చదువుకుంటేనే ఉన్నతమైన చదువులు చదివి ఉన్నతమైన ఉద్యోగాలు చేస్తారని ప్రధానోపాధ్యాయుడు సంజీవరావు తెలిపారు.

# శనీశ్వరుడికి మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక పూజలు.



సంగారెడ్డి జిల్లా వాస్తవ తెలంగాణ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ జహీరాసంఘం మండలంలోని బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమం ఆవరణలో గురువారం మధ్యాహ్నం తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శనీశ్వ-రునికి వేద పండితుల మంత్రోచ్ఛానాల మధ్య ఆశ్రమ పీఠాధిపతి ఆవోదూత గిరి మహారాజ్ నేతృత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈరోజు దస్తగిరి ఆశ్రమంలో శనీశ్వరుడికి పూజలు చేస్తే శని తొలగిపోతుందని ఆవదూత మహారాజ్ నేతృత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి టిపిసిసి కార్యనిర్వాక అధ్యక్షురాలు డాక్టర్ గీతారెడ్డి తదితరులు హాజరయ్యారు.

# కార్యకర్తల కృషి ఫలితంగానే మెదక్లో బిజెపి ఘనవిజయం.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లా కార్యకర్తల అందరి కృషి ఫలితంగానే మెదక్ పార్లమెంట్ స్థానం నుంచి బిజెపి విజయం సాధించిందని జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి అన్నారు. సంగారెడ్డి పట్టణంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజలు అధికార పార్టీని కాదని బిజెపి ఓట్లు వేసినట్లు తెలిపారు. కేంద్రంలో మరోసారి నరేంద్ర మోడీ ప్రధాని పీఠాన్ని అలంకరిస్తున్నారని వివరించారు. మెదక్ జిల్లాలో బిజెపి పార్లమెంట్ అభ్యర్థిగా రఘునందన్ రావును కార్యకర్తల కృషి ఫలితమే ఆయన విజయమని ఆమె తెలిపారు

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మర్యాదపురం కలిసిన గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరరావు



కూసుమంచి వాస్తవ తెలంగాణ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు 07.06.2024 తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు గారు హైదరాబాద్ లో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.. ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేసిన రాయల నాగేశ్వరరావు గారిని అభినందించారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028